www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 27 ఆగస్టు 2025
5
అన్నమయ్య

మెడిసిన్‌లో సీట్ సాధించిన వైష్ణవి స్కూల్ విద్యార్థి



ప్రజాశక్తి-వీరబల్లి
మండలంలోని సానిపాయి, వైష్ణవి స్కూల్ పూర్వవిద్యార్థి 2025-26 నీట్ పరీక్షల్లో ఉత్తమ ర్యాంక్ సాధించిన ఉదయకుమార్‌ను వైష్ణవి స్కూల్ కరస్పాండెంట్ మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబంలో పుట్టి మారుమూల గ్రామం నుంచి నెల్లూరు నారాయణ మెడికల్ కాలేజీలో సీటు సాధించడం అభినందనీయమన్నారు. వీరబల్లి మండలం, సానిపాయి గ్రామం లగిశెట్టివాండ్లకు చెందిన గుర్రయ్య, నాగేశ్వరి కుమారుడు పి. ఉదయ్ కుమార్ నీట్ పరీక్షలో 494 మార్కులు స్టేట్ ర్యాంక్ 1941 సాధించి ఆల్ ఇండియా ర్యాంక్ 59353 సాధించాడు. ఈ విద్యార్థి వైష్ణవి స్కూల్‌లో 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివాడు. పదవ తరగతిలో 580 మార్కులు సాధించాడు. ఉదయ్‌కుమార్‌ను కరస్పాండెంట్, ఉపాధ్యాయులు అభినందించారు.

పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి
సింగిల్ డెస్క్ విధానం క్రింద జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల నుంచి అందిన దరఖాస్తులకు త్వరితగతిన అనుమతులు జారీ చేయాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఛాంబర్‌లో పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో సింగిల్ డెస్క్ విధానం క్రింద గడచిన త్రైమాసికంలో అందిన దరఖాస్తుల పరిష్కారం, చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి వివిధ రాయితీల మంజూరు అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత కాలంలో పరిశ్రమల స్థాపనకు 923 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానంలో వాటిలో 845 పరిశ్రమలకు అనుమతులు మంజూరయ్యాయని తెలిపారు. మిగిలిన 77 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయన్నారు. పరిశీలనలో ఉన్న దరఖాస్తులపై నిర్దిష్ట గడువు లోపల తగిన పరిష్కారం ఇవ్వాలని పర్యావరణ పరిరక్షణ, ఫ్యాక్టరీల శాఖ, లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహానికి పెట్టుబడి రాయితీ, విద్యుత్ రాయితీల క్రింద ఉత్పాదక, సేవా రంగాల్లోని 19 యూనిట్లకు రూ.56.94 లక్షల విలువైన రాయితీలు మంజూరు చేసినట్లు కమిటీ ఆమోదం తెలిపిందన్నారు. విశ్వకర్మ పథకం కింద లబ్ధిదారుల దరఖాస్తులను సంబంధిత బ్యాంకులు మంజూరు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో నూతన పారిశ్రామిక విధానాల అమలు విధివిధానాలను వివరించిన జనరల్ మేనేజర్, పరిశ్రమల స్థాపనకు సహకరించవలసిందిగా అన్ని పరిశ్రమల ప్రతినిధులను కోరారు.సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కె. కృష్ణకిశోర్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, పరిశ్రమల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ చామకూరి శ్రీధర్

పకడ్బందీగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం

గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంలో నిర్దేశించిన అంశాలను పకడ్బందీగా అమలు చేస్తూ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో గర్భస్థ పిండ లింగ నిర్ధారణపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వెల్లడి నిషేధంపై పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. నిషేధిత చట్టంలోని నిబంధనల మేరకు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే కఠిన చర్యలు తప్పవన్నారు. లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా లేదా ప్రోత్సహించిన వారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం ఫ్లెక్సీ బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. కొత్త స్కాన్ సెంటర్లు తప్పనిసరిగా జిల్లా కమిటీ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ప్రతి 5సంవత్సరాలకు రెన్యువల్ చేయించుకోవాలన్నారు. నెల రోజుల ముందే దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రెన్యువల్‌కు వచ్చే స్కానింగ్ కేంద్రాలు హైపవర్ మిషన్ ఎలాంటి లేనిదిశక్తులలో రెన్యువల్ నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై శిశు సంక్షేమం, మహిళా సంఘాలు, పోలీస్ వారి సహకారంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో లింగనిర్ధారణ పరీక్షలు జరగకుండా పోలీసు అధికారులతో వైద్యులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి, డిసిహెచ్ఎస్, డిఎంహెచ్ఒ, శిశు సంక్షేమ శాఖ అధికారి, ఎన్‌జిఒలు, డిఎల్ఎసి కమిటీ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్లకు కృషి

సమావేశంలో మాట్లాడుతున్న పిటిఎం శివప్రసాద్

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్
దేశంలోని మెజారిటీ ప్రజలు లబ్ధి పొందుతున్న రిజర్వేషన్లకు ప్రయివేట్ రంగం మంగళం పాడుతున్న నేపథ్యంలో ప్రయివేట్ రంగంలో కూడా రిజర్వేషన్ల అమలు కోసం ఉద్యమం బలోపేతం చెయ్యాల్సిన సమయం ఆసన్నమైందని విడుదలై చిరుతైగల్ కట్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం పట్టణంలోని ఓ ప్రయివేట్ అతిథిగృహంలో జరిగిన విసికె, బాస్ ముఖ్య ప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2012లో ఎస్ఆర్.మీనన్ కమిషన్ ప్రయివేట్ రంగం రిజర్వేషన్ల అమలుకు సిఫార్సు చేసి, డ్రాఫ్ట్ బిల్లు కూడా రూపొందించారని అన్నారు. దీన్ని వెంటనే పార్లమెంటులో ఆమోదించి, ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల అమలుకు చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్ వర్గాలైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ, ఇడబ్ల్యుఎస్ చెందిన ప్రజలకు ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ల ఆవశ్యకతను తెలియజెప్పాలన్నారు. బలమైన ఉద్యమం నిర్మించేందుకు విసికె పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ఈనెల 31న స్థానిక ప్రెస్ క్లబ్‌లో అవగాహనా సదస్సు నిర్వహించి, కార్యాచరణ ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లోని విసికె, బాస్ రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీల నాయకులందరూ హాజరు కావాలని శివప్రసాద్ కోరారు. సమావేశంలో విసికె, బాస్ నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, చాట్ల బయన్న, పెద్దపాలెం రవిశంకర్, తెట్టు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి : డిఇఒ

ప్రజాశక్తి-రాయచోటి
పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని రకాల ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని డిఇఒ సుబ్రహ్మణ్యం సూచించారు. రాయచోటి లోని డైట్‌లో మంగళవారం పిఎంశ్రీ పాఠశాలల ప్రిన్సిపల్స్ ప్రధానోపాధ్యాయులు, యూనిట్ లీడర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఇఒ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న 39 పిఎం శ్రీ పాఠశాలల్లో స్కౌట్ కార్యకలాపాల కోసం సమగ్ర శిక్ష ద్వారా కేటాయించ బడిన 50 వేల రూపాయలను నిబంధనల ప్రకారం ఖర్చు చేయాలన్నారు. విద్యార్థులలో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ దోహదపడుతుందన్నారు. స్కౌట్ లో ప్రవేశం పొందడం వల్ల విద్యార్థులకు దేహదారుఢ్యం, నిజాయితీ, ధైర్య సాహసాలు, సేవాగుణం లాంటి ఉత్తమ పౌరసత్వ లక్షణాలతో పాటు విద్య, ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం లభిస్తుందన్నారు. స్కౌటిజం ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం స్కౌట్ జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం పాఠశాలల్లో నిర్వహించవలసిన స్కౌట్ కార్యకలాపాల గురించి వారికి అవగాహన కలిగించారు. స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను ఆన్లైన్లో ఏ విధంగా నమోదు చేయాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం స్కౌట్ నందు శిక్షణ పూర్తి చేసిన యూనిట్ లీడర్లకు డిఇఒ ధ్రువపత్రాలను అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, సమగ్ర శిక్ష అసిస్టెంట్ ఏఎంఓ షమీవుల్లా ,స్కౌట్ మాస్టర్స్, గైడ్ కెప్టెన్స్ పాల్గొన్నారు.

ధ్రువపత్రాలను అందిస్తున్న డిఇఒ సుబ్రహ్మణ్యం

టిడిపిని బలోపేతం చేయడమే లక్ష్యం : 'చమర్తి'



సిఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న జగన్‌మోహన్‌రాజు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్
రాబోయే రోజుల్లో టిడిపిని సంస్థాగతంగా మరింతగా బలోపేతం చేయడమే లక్ష్యంగా పని చేస్తామని రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు పేర్కొన్నారు. మంగళవారం పార్టీ పటిష్టత కోసం పార్టీ ముఖ్య నాయకులతో కలిసి గ్రామ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పిస్తామని, పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి మంచి రోజులు రానున్నాయని, రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూర్ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, క్లస్టర్ ఇన్‌ఛార్జిలు, యూనిట్ ఇన్‌ఛార్జిలు, బూత్ కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి పంపిణీ : స్థానిక టిడిపి కార్యాలయంలోపలువురి నిరుపేద బాధిత కుటుంబాలకు సిఎం సహాయనిధి చెక్కులను జగన్‌మోహన్‌రాజు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అప్పులో ఊబిలో ఉన్నా వాటన్నిటిని పక్కనపెట్టి పేదల కోసం సిఎం చంద్రబాబు పేదల పక్షపాతిగా నిలబడుతున్నారన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలు మాట్లాడుతూ తాము ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేక తాము పడుతున్న ఇబ్బందులు చూసి సిఎం తమను ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తమకు సహకరించిన జగన్‌మోహన్‌రాజుకు ధన్యవాదాలు తెలిపారు.

వలసల నివారణకు 'ఉక్కు' ఏర్పాటే ఏకైక మార్గం

- డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న

ప్రజాశక్తి - బద్వేలు
కడపలో ప్రభుత్వరంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు కోసం రాష్ట్ర వ్యాప్తంగా డివైఎఫ్ఐ పోరాటాలు ఉధృతం చేస్తామని, వెనుకబడిన రాయలసీమ లాంటి ప్రాంతంలో వలసలు నివారణకు కడప ఉక్కు పరిశ్రమ ఏకైక మార్గమని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న తెలిపారు. మంగళవారం డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సమావేశం బద్వేలులో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే వెనుకబడిన రాయలసీమలో కరువు వలసలతో ఉపాధి పరిశ్రమలు లేక యువత వలసలు పోతున్నారన్నారు. వలసలు, ఆత్మహత్యల నివారణకు కడప ఉక్కు లాంటి భారీ పరిశ్రమ అవసరమని పేర్కొన్నారు. కేంద్రం ఎందుకు కడప ఉక్కుపై నోరు మెదపడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలిపారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో కడప ఉక్కుపైన ఎంపీలు మాట్లాడకపోవడం దారుణమని విమర్శించారు. కడప ఉక్కుపై రాష్ట్ర స్థాయి ఉద్యమాలు చేపడతామని చెప్పారు. జిల్లాలో సిమెంటు, సోలార్ పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వాటిలో స్థానిక యువతకు ఉద్యోగాలు లేవన్నారు. ఇక్కడి భూమి తీసుకొని, ఇక్కడి వనరులు వాడుకొని ఇక్కడ లాభాలు సంపాధించి స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో ఎందుకు నిర్లక్ష్యమని, స్థానిక పరిశ్రమలో యువతకు ఉద్యోగాలు ఇవ్వకుంటే పరిశ్రమలు ముట్టడిస్తామని పేర్కొన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముడియం చిన్ని, వీరనాల శివకుమార్ మాట్లాడుతూ నిర్వాసిత యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. తెలుగుగంగ, సోమశిల, గండికోట నిర్వాసిత ప్రజల వద్ద భూములు కోల్పోతే యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేస్తున్నారని, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, జిల్లా ప్రజాప్రతినిధులను డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. కడప ఉక్కు కోసం భవిష్యత్‌లో జరిగే పోరాటాలలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రెబ్బ నర్సింహులు, జిల్లా సహాయ కార్యదర్శి ఎస్‌కె ఆదిల్, జిల్లా కమిటీ సభ్యులు విజయ్, విశ్వనాథ్, సురేంద్ర, మస్తాన్ షరీఫ్, ఫాతిమా యువరాజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రామన్న

రాయచోటినే జిల్లా కేంద్రంగా కొనసాగించాలి

ప్రజాశక్తి-రాయచోటి
అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటినే కొనసాగించాలని గతంలో రాష్ట్ర రాజధానిగా అమరావతినే ఉంచాలని అక్కడ రైతులు చేసిన ఉద్యమ తరహాలో రాయచోటి ప్రాంత ప్రజలు ఉద్యమిస్తామని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి తెలిపారు.ముఖ్యమంత్రి చంద్రబాబు 2024 ఎన్నికల సందర్భంగా రాయచోటి బహిరంగ సభలో ప్రజలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో అన్ని విధాలా పరిశీలించిన మీదట రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని శాసన సభ నియోజకవర్గాల, మండల నైసర్గిక స్వరూపాలు దృష్టిలో ఉంచుకొని అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని నిర్ణయించడం జరిగిందని ఆయన తెలిపారు.దేశ స్థాయిలో త్వరలో జరిగే పార్లమెంట్,శాసన నియోజకవర్గాల పునర్విభజన చేసిన తర్వాతనే జిల్లాల పునర్వ్యవస్థీకరణ చేస్తే సహేతుకంగా ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లా పరిధిలోని పార్లమెంటు సభ్యులు, అందరూ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు విశాల దృక్పథంతో, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని తమ తమ సుస్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పలువురు సిఐల బదిలీలు

ప్రజాశక్తి-కడప అర్బన్: జిల్లాలో పలువురు సిఐలను బదిలీచేస్తూ కర్నూల్ రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. కడప రిమ్స్ సిఐగా రామకృష్ణారెడ్డి, కడప రూరల్ సిఐగా బాల మద్దిలేటిని నియమించారు. అన్నమయ్య ఎస్‌బి సిఐగా పనిచేస్తున్న తిమ్మారెడ్డి ప్రొద్దుటూరు 1 టౌన్ సిఐగా బదిలీ అయ్యారు. ప్రొద్దుటూరు వన్‌టౌన్ సిఐ రామకృష్ణారెడ్డి కడప రిమ్స్ సిఐగా బదిలీ చేశారు. కడప రిమ్స్ సిఐ సీతారామిరెడ్డి పులివెందుల అర్బన్ సిఐగా బదిలీ అయ్యారు. పులివెందుల సిఐ చాంద్‌బాషా నంద్యాల సైబర్ క్రైమ్ సిఐగా బదిలీ అయ్యారు. నంద్యాల సైబర్ క్రైమ్ సిఐగా ఉన్న వంశీధర్ ఖాజీపేట సిఐగా బదిలీ అయ్యారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ మోహన్‌ను కడప విఆర్‌కు అటాచ్ చేస్తూ ఆదేశాలు వెలువరించారు. రెండు రోజుల క్రితం చింతకొమ్మదిన్నె సిఐగా బాధ్యతలు చేపట్టిన నాగభూషణం ప్రొద్దుటూరు రూరల్ సిఐగా బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న సిఐ బాలమద్దిలేటిని కడప చింతకొమ్మదిన్నె సిఐగా నియమించారు.

ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్: ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని జైలర్ లక్ష్మణరావు తెలిపారు. మంగళవారం స్థానిక జైలులో ఆర్ఆర్ఎస్ సంస్థ ఆధ్వర్యంలో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆదేశాల మేరకు రిమాండ్ ఖైదీలకు హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి గురించి అవగాహన కల్పించారు. అనంతరం అందరికీ రక్త పరీక్షలు నిర్వ హించారు. అనంతరం జైలర్ జైలర్ లక్ష్మణ్‌రావుతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ రావు మాట్లాడుతూ సత్ప్రవర్తన కలిగి, హెచ్ఐవి గురించి అవగాహన కలిగి, కుటుంబ సభ్యులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. ఎఎన్ఎం శ్వేత, జనార్ధన్ ఏ విధంగా ఎయిడ్స్ సంక్రమిస్తుంది, వాటి లక్షణాలు, నివారణ మార్గాలను వివరించారు. కార్యక్రమంలో లెప్రా సొసైటీ కో-ఆర్డినేటర్ పవన్‌కుమార్ పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జైలర్, సంస్థ సభ్యులు

ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి-కడప అర్బన్ : ఎలక్ట్రానిక్ వ్యర్థాలతో జాగ్రత్తగా ఉండాలని ఎపి కాలుష్య నియంత్రణ మండలి కడప ప్రాంతీయ కార్యాలయం పర్యావరణ ఇంజినీర్ సుధ తెలిపారు. హుల్లాడెక్ రీసైక్లింగ్, ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలితో కలిసి హోటల్ మానస ఇన్‌లో ఎలక్ట్రానిక్ వ్యర్థాల (ఈ-వెస్ట్) నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమన్నారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సరిగ్గా పారవేసే బాధ్య తను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు. ముందుగా ధృవీకరించిన రీసైక్లర్లను గుర్తించాలన్నారు. వారి ద్వారా వ్యర్థాలను సక్రమంగా చానలైజ్ చేయాలన్నారు. రీసైక్లర్లు, పరిశ్రమలు, గృహాలు కలిసి పని చేసినప్పుడే స్థిరమైన వ్యర్థ నిర్వహణ వ్యవస్థను నిర్మించగలమని తెలిపారు. హుల్లాదేక్ రీసైక్లింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రేయ ఖండేలియా రావత్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు బాధ్యతాయుతమైన ఈ-వేస్ట్ నిర్వాహణ పద్ధతులను అవలంభించాల్సిన అవసరం ఉందన్నారు. వాడిన ఎలక్ట్రానిక్ పరికరాలను సరిగా నిర్వహించకపోతే అవి పర్యావరణాన్ని ధ్వంసం చేయంతో పాటు విషపదార్థాలు తీవ్రమైన అనారోగ్య సమస్యలను కలిగిస్తాయని తెలిపారు. సమర్థవం తమైన ఈ-వెస్ట్ నిర్వహణ కోసం వ్యక్తులు, పరిశ్రమలు, సంస్థలు కలిసి పనిచేయాలన్నారు. అవగాహన, సేకరణ, రీసైక్లింగ్ ఈ మూడు సమ న్వయంతో జరిగితేనే పర్యావరణ పరిరక్షణ సాధించగలమన్నారు. కార్యక్రమంలో శ్రీనివాసన్‌మూర్తి, డిఐసి జిఎం చాంద్‌బాషా పాల్గొన్నారు.

క్విజ్ పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులు

ప్రజాశక్తి-మదనపల్లె: రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ విజయవాడ ఆధ్వర్యంలో కె.యల్ యూనివర్సిటీలో నిర్వహించిన క్విజ్ కాంపిటీషన్-2025లో మదనపల్లె శ్రీకృష్ణారెడ్డి సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు అగ్రస్థానాన్ని సాధించి ప్రతిభ చూపారని ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి తెలిపారు.ఈ పోటీలో కళాశాల విద్యార్థులు పి.నూలా అంజుమ్, ప్రభుకుమార్ ప్రథమ బహుమతి గెలుచుకుని రూ.10వేలునగదు పురస్కారాన్ని అందుకున్నారని తెలిపారు. విద్యార్థుల ఈ విజయంపై కళాశాల ప్రిన్సిపల్ ఎన్.కృష్ణారెడ్డి అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

29న తెలుగు భాషా దినోత్సవం

ప్రజాశక్తి-కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో 'వ్యావహారిక భాషా పితామహుడు' గిడుగు వెంకట రామమూర్తి 162వ జయంతి, తెలుగు భాషా దినోత్సవాన్ని 29వ తేదీ ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య జి.పార్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్యక్రమంలో 'తెలుగు భాష-గిడుగు వెంకట రామమూర్తి కృషి' అనే అంశంపై శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ రిటైర్డ్ ఆచార్యులు ఆచార్య మేడిపల్లి రవికుమార్ ప్రసంగిస్తారని తెలిపారు.

28న అంతర్జాతీయ సమావేశం

ప్రజాశక్తి - కడప: ప్రభుత్వ పురుషుల కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీన సమగ్ర జీవశాస్త్రం, ఔషద శాస్త్రంలో జరిగే పరిశోధనలు గురించి అంతర్జాతీయ సమావేశం నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ తెలిపారు. ఈ సమావేశానికి దేశ విదేశాల నుంచి శాస్త్రవేత్తలు పాల్గొంటున్నారని తెలిపారు. సమావేశానికి దాదాపు 200 పైగా పరిశోధిక వ్యాసాలును పరిశోధకులు సమర్పించారని కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ వీర నాగేంద్ర కుమార్ పేర్కొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు : కలెక్టర్

ప్రజాశక్తి- రాయచోటి
మట్టి గణేష్ విగ్రహాలను వాడుదాం పర్యావరణ పరిరక్షణకు చేయూత నిద్దాం కలెక్టర్ శ్రీధర్ చామకూరి పేర్కొన్నారు.వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జిల్లా కాలుష్య నియంత్రణ మండలి, రాయచోటి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం రాయచోటి మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ శ్రీధర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సహజ రంగులతో తయారు చేసిన మట్టి గణేష్ విగ్రహాలను వాడి వాటిని ప్రోత్సహించాలని పర్యావరణ పరిరక్షణకు మన వంతు బాధ్యతగా చేయూతను అందిద్దామని పిలుపునిచ్చారు.మట్టి విగ్రహాలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాలను వాడి నీటి కాలుష్యం, భూమి కాలుష్యం చేయకూడదన్నారు. రసాయనికంగా కృత్రిమ రంగులతో కూడిన గ్రహాలను వాడి నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం అవుతుంది అని భూమి సారవంతం తగ్గుతుంది అని త్రాగునీటికి ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. వినాయకుని పండుగను పర్యావరణానికి అనుకూలంగా జరుపుకుందాం, మన చెరువులు, జలవనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిందాం, చెరువులు, సరస్సులు జలాశయాలు, జీవరాశుల మనుగడ ముఖ్యమని వాటి సంరక్షణ మనందరి బాధ్యత అన్నారు. ముఖ్యంగా పూజా సామగ్రిని కొన్నప్పుడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ లో ఇస్తున్నారు అని సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఇష్టానుసారంగా వినియోగించి పడేయడం వల్ల కాలుష్యం ఎక్కువ అవుతోందిన్నారు. కార్యక్రమంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి ఇంజనీర్ సుధా, రాయచోటి తహశీల్దార్ నరసింహ కుమార్, మున్సిపల్ కమిషనర్ జి. రవి, ఎఇఇ అనిల్ కుమార్ రెడ్డి, అనాలసిస్ట్ సునీల్ కుమార్, సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ శ్రీధర్

సమావేశంలో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

నిబంధనల మేరకే విగ్రహాల ఏర్పాటు

- సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్
వినాయకచవితి పండుగ సందర్భంగా నిబంధనల మేరకే విగ్రహాలు ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఎస్‌పి మహేంద్ర సూచించారు. మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో వినాయక నిర్వహణ ఉత్సవ కమిటీ సభ్యులు, మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసేవారు పోలీసు సూచనలు పాటించాలన్నారు. పోలీస్ శాఖకు అందించిన రూట్ మ్యాప్ మేరకే ఊరేగింపు నిర్వహించాలన్నారు. విగ్రహం ఏర్పాటు, నిమజ్జనం సమయాల్లో శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలిగించకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకుల దేనన్నారు. డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు ఉంటుందన్నారు. డిఎస్‌పి మాట్లాడుతూ ఇంకా ఎవరైనా విగ్రహ ఏర్పాటుకు పోలీస్ శాఖ తయారుచేసిన దరఖాస్తు ఫారంను ఇవ్వకుంటే వెంటనే ఇవ్వాలని తెలిపారు. మదనపల్లెలో అన్ని మతాలవారు సహకరించి వినాయక చవితి పర్వదినం ప్రశాంతంగా జరిగేలా చూడాలన్నారు. విగ్రహం ఏర్పాటు చేసే మండపాన్ని ప్రజలకు, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. మండపాల్లో అశ్లీల నృత్యాలు నిషేదమన్నారు. లౌడ్ స్పీకర్లను రాత్రి 10.30 గంటల తరువాత ఆపేయాలన్నారు. ప్రతి మండపంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు చిన్నపిల్లలను చెరువు దగ్గరకు తీసుకెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. వినాయక నిమజ్జనోత్సవాలు ముగిసేంత వరకు నిర్వహణ కమిటీకి ఎటువంటి సమస్యలున్నా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదు చేయెుచ్చునన్నారు. క్విక్ రెస్పాన్స్ టీమ్ ను ఏర్పాటు చేస్తున్నామని, నిమజ్జనోత్సవాల్లో గొడవలు సృష్టించే వ్యక్తులను, గతంలో గొడవలకు పాల్పడిన వారిని గుర్తించి ముందస్తు బైండోవర్లు చేస్తామన్నారు. కార్యక్రమంలో అన్ని మతాలకు చెందిన మత పెద్దలు, వినాయక విగ్రహాల నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి బోరును ప్రారంభిస్తున్న టిడిపి నాయకులు

తాగునీటి సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని గోపగుడిపల్లి కస్పా ప్రజానీకనికి తాగునీట సమస్యను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకులు మంగళవారం బోరు వేయించారు. ఇటీవల గ్రామ ప్రజానీకం తాగు నీటి సమస్య పరిష్కరించాలంటూ మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి వారి మేనల్లుడు మౌర్య రెడ్డికి ఆదేశాలు ఇవ్వ డంతో ఆయన గ్రామ నాయకులతో కలిసి బోర్ వేయించారు. నీరు సమృద్ధిగా పడడంతో గ్రామస్తులు, మహిళలు తమ గ్రామానికి తాగునీటి సమస్య తీరిందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కారంలో ముఖ్య భూమిక పోయిన గ్రామ నాయకులు వెంకటరామరాజు, సుబ్బారెడ్డి, నాగేంద్రకు, మహిళలు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రత్యూష'లో ముందస్తు వినాయక చవితి వేడుకలు

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల కేంద్రంలోని శ్రీ ప్రత్యూష హైస్కూల్‌లో మంగళవారం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ముందస్తు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థులు మట్టి వినాయక ప్రతిమలను సొంతంగా తయారు చేశారని ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశా లలో ప్రతిష్టించిన వినాకమయ్యకు అనేక రకాల పిండి వంటకాలను, పూలు పత్రాలను పెట్టి అలంకరించారు. వినాయక చవితి విశిష్టత గురించి ఉపాధ్యా యులు విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజశేఖర్, ఇంచార్జ్ రాధా, రవీంద్రబాబు, సుబ్బ నరసింహులు, ఉపాధ్యాయులు వాసు, గంగ, సురేష్ , బాబి, మౌనిక, కృష్ణ, రెహమాన్, నాగలక్ష్మి, సరళమ్మ, రహిమాన్, రెడ్డమ్మ, మహ బూబ్, నీలవేణి దివ్య శ్రావణి పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మన అందరి బాధ్యత అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ బాబు తెలిపారు. మంగళవారం నిమ్మనపల్లె, వెంగంవారిపల్లె గ్రామంలో డిప్యూటీ ఎంపిడిఒ బాలరాజుతో, సర్పంచులతో, పంచాయతీ కార్యదర్శులతో కలసి మురుగునీటి కాలువలను పారిశుధ్య కార్మికుల చేత శుభ్రం చేయించారు. మురుగునీటి కాలువలు పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు వాటిలోని పూడికను తీయాలని పారిశుధ్య కార్మికులకు సూచించారు. ఇంటింటా చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలించాలని అన్నారు. ఇప్పటికే చెత్తన సేకరించే కార్యక్రమం మండలంలోని అన్ని పంచాయతీలలో ప్రతిరోజూ పంచాయతీ కార్యదర్శులు దిగ్విజయంగా నిర్వహి స్తున్నారని అభినందించారు. చెత్త బండి తమ వీధిలోకి వచ్చినప్పుడు తన ఇంటిలోని చెత్తను చెత్త బండిలో వేయాలని తెలిపారు. ప్రస్తుతం దోమల బెడద అధికంగా ఉంటుం దని దోమల నివారణ కోసం తగు చర్యలు తీసుకో వాలన్నారు. ఇంటి చుట్టూ నీటిని ఒకే చోట ఎక్కువ కాలం నిలువ ఉంచవద్దని సూచించారు. ఎక్కువ కాలం నిల్వ ఉన్న నీటిలో దోమల ప్రభలే అవకాశం ఉందన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లికార్జున, సర్పంచు జి.శ్రీవాణి నవీన్, పంచాయతీ కార్యదర్శులు నాగరాజా, నాగభూషణం పాల్గొన్నారు.

ఘనంగా మదర్‌థెరిసా జయంతి వేడుకలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

మానవత్వానికి మరోపేరు మదర్ థెరిసా అని చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థల జనరల్ సెక్రటరీ ఎ.కవితారాణి అన్నారు. మంగళవారం మదర్ థెరిసా 115వ జయంతి వేడుకలను సంస్థనందు ఘనంగా నిర్వహించి, ఆమె చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మనిషికి మరణం ఉంటుంది గానీ, మానవత్వానికి మరణం ఉండదన్నారు.ఆ మానవత్వమే మన మదర్ థెరీసా అని, ఆమె ఎప్పుడూ మనలాంటి ఎంతోమందికి స్ఫూర్తిదాయ కమన్నారు. ఎంతోమంది పేదవారి ఆకలి తీర్చి, విద్యాబుద్ధులు నేర్పి ప్రపంచమే మెచ్చిన అమ్మగా కీర్తి గడించారన్నారు. వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ ఓపిక, సహనం, వినయం, విధేయత, నిజాయితీ, నిబద్ధత కలిగిన జీవితాన్ని అనుసరించాలని, ఇవన్నీ కలగలిసిన ఏకైక వ్యక్తి మదర్ థెరిసా అన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ జివి ఎస్ బాబు, కోశాధి కారి పట్నం గిరిజమ్మాల్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణచరణ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వృద్ధులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల పరిధిలోని దలవాయిపల్లి ఆదర్శ పాఠశాలలో మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఉపా ధ్యాయ రమణ మాట్లాడుతూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అనే సందేశాన్ని ఇచ్చి పేదల పాలిటి పెన్నిధిగా అభాగ్యుల పాలిట ఆశాజ్యోతిగా సర్వజనులకు సేవ మూర్తిగా నిలిచిన గొప్ప వ్యక్తి మదర్ థెరిస్సా అని కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేరుశనగ పంటపై అవగాహన

ప్రజాశక్తి- కలకడ : పొలం పిలుస్తుంది కార్యక్రమంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించినట్లు వ్యవసాయ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం మండలంలోని దేవులపల్లి, కోనప్పగారిపల్లి పంచాయతీలలో రైతులకు వేరుశనగ పంటపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం తెలిపారు.ప్రస్తుతం వేరుశనగ పంట పూత ఊడగలు దిగుతుండడంతో అధిక దిగుబడులకు రైతులకు సూచనలు ఇచ్చినట్లు చెప్పారు. పంటకు జిప్సం ఎకరాకు 200 కేజీలు వేసినచో వేరుశనగ దిగుబడి అధికంగా ఉంటుందని రైతులకు తెలిపారు. బద్ది పురుగు నివారణకు స్పైనో సాడ్, మచ్చ నివారణకు ఎం-45 పంటకు వేయాలన్నారు తర్వాత 80శాతంతో రైతులకు డ్రోన్ పొందే అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ వకాశాల్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించినట్లు తెలిపారు. కార్యక్ర ౕమంలో జిల్లా వనరుల కేంద్రం జిల్లా నుంచి రామకృష్ణారాజు. ఆర్ఎస్‌కె సిబ్బంది ఇంద్రజ నవాజ్ రెడ్డి, ప్రియ, సర్పంచ్, వెంకటరమణ రైతులు పాల్గొన్నారు.

పేదలకు వరం సిఎం సహాయనిధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లె : కష్టకాలంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సాయం అందిస్తూ ఆదుకుంటున్నారని ఎమ్మెల్యే షాజహాన్ భాష తెలిపారు. మదనపల్లి గ్రామీణ మండలం సిటిఎం పంచాయతీ చిన్నాయని చెరువుపల్లి గ్రామానికి చెందిన జయకృష్ణకు రూ.1,78,174, దయ్యాలవారిపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులకు రూ.1,20,000ల చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదవాడు అనారోగ్యంతో అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్న సమయంలో సిఎం సహాయనిధి ద్వారా ఆదుకుంటున్నారం. ఇప్పటివరకు మదనపల్లి నియోజకవర్గంలో రూ.5 కోట్లకు పైగా సహాయనిధి చెక్కులు పంపిణీ అయ్యాయని అన్నారు. ఇద్దరు బాధితులకు మొత్తం రూ.2.90లక్షలు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి స్వామి, ఓసూరి కిరణ్, చల్ల నరసింహులు, మిట్టపల్లి రాజు, శంకర్‌రెడ్డి, నరసింహులు, చలపతి, చిటికెవెంకటరమణారెడ్డి, కూరాకుల శ్రీనివాసులు, నవీన్ చౌదరి పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE RAYACHOTY

E.A. NO. 2/2023

E.P.NO. /2025

D.S.Abdul Raheem, S/o Late Abdul Haleem 63/51, Buden Sab street, Rayachoty.

...Petitioner/D.Hr.

Vs

Anthus Samiunnissa W/o Shaik Bashu15/K-464, Muslim Pura street, Opp. Chinthapandu Chillara Dhukanam, Kottapalli, Rayachoty.

...Respondent/J.Dr.

H4 NOTICE

The petitioner has filed this petitioner against you is stands posted on 29/08/2025 at10:30 am. You shall appear petitioner in Person of through your Counsel. If you failed your absence, the matter will be decided in ex party . By order of the Hon'bal Court.

//By Order of the Court//

V. AZMATHULLA,

BA., B. L., D. L. L. A. L,

Advocate for D.Hr.

RAYACHOTY. Cell: 9963612791

ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు : డిఎ

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

రైతులకు అవసరమైన ఎరువులను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి శివ నారాయణ హెచ్చరించారు. మంగళవారం మదనపల్లి వ్యవసాయ శాఖ ఎడిఎ రమేష్ రాజు, ఎఒ మంజుల తో కలసి మండలంలో ఆయన పర్యటించారు. ముందుగా నిమ్మనపల్లిలోని రైతు సేవా కేంద్రాలను, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయాన్ని తనిఖీ చేశారు. సహకార సంఘం సీఈవో హరినాద్ రెడ్డి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రస్తుతం యూరియా కోసం రైతులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. మంగళవారం నిమ్మనపల్లె రైతు సేవా కేంద్రం పరిధిలో 450 బస్తాల యూరియాను రైతులకు పంపిణీ చేశామన్నారు. మరో రెండు రోజుల్లోనే అగ్రహారం, బండ్లపై, కొండయ్యగారిపల్లె గ్రామాలకు యూరియాను తెప్పిస్తున్నట్లు వివరించారు. యూరియా కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తగినంత ఎరువులను రైతులకు అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఎరువుల దుకాణదారులు ఎరువులపై కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తుంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అటువంటి వారిపై తనిఖీలు నిర్వహించి తక్షణం, చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం కొమ్మిరెడ్డిగారిపల్లెలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయంలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై సూచనలు ఇచ్చారు. రైతులు వ్యవసాయానికి రసాయనిక ఎరువుల కంటే సేంద్రియ ఎరువులను వాడడం వలన భూమిలో సాంద్రత పెరగడమే కాకుండా అధిక

కొమ్మిరెడ్డిగారిపల్లెలో రైతులకు సూచనలిస్తున్న డిఎ శివన్నారాయణ

దిగుబడులను సాధించవచ్చన్నారు. రసాయనిక ఎరువులు అధిక మోతాదులో వాడటం వలన భూమిలో సారవంతం తగ్గుతుందన్నారు. పంటకు ఎంత అవసరమో అంత మోతాదులోనే ఎరువులను వాడాలని సూచించారు. వరి నాట్లలో గాలి బాటలను వదలడం వలన గాలి వెలుతురు పంటకు తగిన మోతాదులో అందుతుందని తద్వారా పంట ఆరోగ్యకరంగా పెరిగి అధిక దిగుబడిని ఇస్తుందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. వ్యవసాయ అధికారుల సూచనలను పాటిస్తూ రైతులు మేలైన దిగుబడిలతో సరైన గిట్టుబాటు ధరలతో లాభాలను ఆర్జించి సంతోషంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మంజుల, వైస్ ఎంపిపి జయప్రకాశ్ రెడ్డి, ఆర్.ఎస్.కె సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులు ఆర్థికంగా ఎదగాలి : సిఇఒ

మాట్లాడుతున్న సిఇఒ హరినాథరెడ్డి

పజాశక్తి-నిమ్మనపల్లె

రైతులు ఆర్థికంగా ఎదగాలని నిమ్మనపల్లి వ్యవసాయ సహకార సంఘం సంస్థ సిఇఒ హరినాథ్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం స్థానిక సింగిల్ విండో కార్యాలయంలో ఆయన డిసిసి బ్యాంక్ మదనపల్లి బ్రాంచ్ మేనేజర్ సోమశేఖర్‌రెడ్డితో కలసి రైతులతో, ఖాతాదారులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయాన్ని నమ్ముకొని శ్రమిస్తున్న, జీవిస్తున్న రైతులు ఆర్థికంగా ఎదగడానికి వ్యవసాయ సహకార సంఘం సంస్థ రైతులకు అనేక ప్రోత్సాహకాలను అందిస్తున్నాదని తెలిపారు. రైతుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం రైతుల కోసం విత్తనాలను అందిస్తూ, పండించిన పంటల దిగుబడిని కొనుగోలు చేస్తూ, వ్యవసాయ దిగుబడులను నిల్వ ఉంచుకో వడానికి గోడౌన్లను ఏర్పాటు చేస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్నాదని పేర్కొన్నారు. మండలంలోని రైతుల అవసరాల నిమిత్తం వెంగంవారిపల్లి, రెడ్డివారిపల్లి గ్రామంలో ఒక్కొక్కటి సుమారు రూ.1.20 కోట్ల నిధులు వెచ్చించి గోడౌన్లను నిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇవి రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులు పండించిన పంటలకు ఒక్కొక్కసారి గిట్టుబాటు ధరలు లేక వారు నష్టపోయే ప్రమాదం ఉందని, దీనిని అధిగమించడానికి రైతులు పండించిన పంటలను గోడౌన్లలో నిల్వ ఉంచుకొని ధరలు ఉన్న సమయంలో వారి ఉత్పత్తులను విక్రయించ ుకోవడానికి వీలుగా గోడౌన్లను నిర్మించడం జరిగిందన్నారు. ఇందులో క్వింటాకి ప్రభుత్వం నిర్దేశించిన ధరలను అద్దె రూపంలో తీసుకోవడం జరుగు తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం సౌర విద్యుత్ సదుపాయాన్ని 80 శాతం సబ్సిడీతో అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. సౌర విద్యుత్ ఏర్పాటు కోసం మిగిలిన 20 శాతం నగదు కోసం సహకార సంఘాన్ని ఆశ్రమిస్తే తాము మంజూరు చేయిస్తామని తెలిపారు. సహకార సంఘం ద్వారా రూరల్ హౌసింగ్ కోసం 12 శాతంతో రూ.5 లక్షల వరకు లోన్ అందు బాటులో ఉందన్నారు. రైతుల కోసం క్రాప్ లోను మంజూరు చేస్తున్నామని తెలిపారు. వ్యవసాయ సహకార సంఘం ఇప్పటికే ఎరువుల దుకాణాన్ని, జనరిక్ ఔషధాల దుకాణాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. రైతులు తమ అవసరాల నిమిత్తం వ్యవసాయ సహకార సంఘాన్ని సంప్ర దించి అందులోని సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచి ంచా రు. కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీనివాసులు, వేణు, ధనుం జయు లు, రైతులు పాల్గొన్నారు.

ఉల్లాస్‌తో అక్షర వికాసం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమంపై ఎంపిడిఒ జయశ్రీ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లా డుతూ అక్షరాస్యత పెంపుదలలకు చర్చించినట్లు తెలిపారు. గ్రామస్థాయిలో వయోజన విద్య కేంద్రా ల ఏర్పా టుపై దృష్టి పెట్టాలని తెలిపారు. ఉల్లాస్ జీవితాంతం నేర్చుకునే అవకాశాల కల్పన కోసం కేంద్ర ప్రణాళిక రూపొందించిందని పేర్కొన్నారు. మానవ కేంద్రీ కంగా ఉల్లాసను అమలు చేయా లన్నారు. ఆర్థిక అక్షరాస్యత, సాంకేతిక అక్షరా స్యత, క్రియాత్మక అక్షరాస్యత సాధించే దిశగా అడు గులు వేస్తుందన్నారు. జీవితాంతం నేర్చుకొనే అవకాశాల కల్పనే ఉల్లాస్ లక్ష్మని పేర్కొన్నారు. ఉపా ధ్యాయులు, విద్యాసంస్థల పాత్ర కీలకమని తెలపారు. స్వచ్ఛంద సంస్థల భాగ స్వామ్యంతో కార్య క్రమం అమలు లక్ష్యమని తెలపాలు. పి4 మార్గదర్శకులతో గ్రామాలలో ఉన్న నిర్లక్ష్య రాశులను మ్యాపింగ్ చేయాలని నిరక్షరాశులపై మార్గ దర్శకుల పర్యవేక్షణ ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్‌రాజు, నాగ తిరుమలరావు, ఎపిఒ శ్రీనివాసులు, ఎపిఎం సుబ్బలక్ష్మి, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

పశుగ్రాస విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

పశు సంవర్తక శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 5 కేజీల మొక్కజొన్న రూ.85లకు పాడి రైతులకు పంపిణీ చేశారు. తంబళ్లపల్లె మండలానికి 10 టన్నుల మొక్క జొన్న విత్తనాలు సరఫరా అవ్వగా కన్నె మడుగు , గుండ్లపల్లె పశువైద్య కేంద్రాలు, కోసు వారిపల్లె, కోట కొండ, గోపి దిన్నె, కోటాల గ్రామీణ పశువైద్య శాలల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నాయని అధికారులు తెలిపారు. ఆసక్తి గల రైతులు ఆధార్ కార్డు, భూమి పాస్ బుక్‌తో సమీపంలోని పశు వైద్య కేంద్రం లో సంప్రదించ వచ్చని తెలిపారు. రైతులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హైవేలో బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి-కలికిరి

తిరుపతి-అనంతపురం హైవే లో కలికిరి ఫ్లై ఓవర్ వద్ద బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని వైసిపి రాష్ట్ర ఎస్‌సి కన్వీనర్ వి.హరి నేషనల్ హైవే అథారిటీ వారిని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణాశాఖ, నేషనల్ హైవే అథారిటీ వారు కలికిరికి సరైన బస్ స్టాప్ సూచికను కానీ, ఫ్లై ఓవర్ బ్రిడ్జ్ లో లింకు లేకుండా చేయడం చాలా దారుణమన్నారు. పట్టణం దాదాపు 20 సంవత్సరాల నుంచి దినదినాభివృద్ధి చెందుతోందని తెలిపారు. విద్యాసంస్థలు, పోలీస్ శాఖ శిక్షణ సంస్థలు, వివిధ రకాల కళాశాలతో అత్యధిక జనాభా కలిగి ఉన్నారని పేర్కొన్నారు. నేషనల్ హైవే వారు స్పందించి ప్రయా ణికులు సౌకర్యం కోసం బస్‌స్టాప్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

మండపాల వద్ద జాగ్రత్త : సిఐ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కమిటీ సభ్యులు బాధ్యత వహించాలని వాల్మీకిపురం సిఐ రాఘవరెడ్డి సూచించారు. మంగళవారం వాల్మీకిపురం సర్కిల్ పరిధిలోని గుర్రంకొండ, వాల్మీకిపురం మండలాల్లో వినాయక మండపాలను సందర్శించి కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటు చేసినప్పటి నుంచి నిమజ్జనం కార్యక్రమం వరకు ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు గాని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గాని చేపట్టకూడదని హెచ్చరించారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, డిజేలు, సినిమా పాటలు, ఫోక్ సాంగ్స్ వంటివి పెట్టకుండా దైవభక్తితో పండగను భక్తిశ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని సూచించారు. అనంతరం వినాయకుని నిమజ్జనం చేసే రెడ్డికుంటను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఐలు చంద్ర శేఖర్, రఘు రామ్, సిబ్బంది బాబా ప్రసాద్, రిజ్వాన్ పాల్గొన్నారు. **చిట్వేలి :** వినాయక చవితి పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని, నిబంధనలు అతిక్రమి స్తే అవస్థలు తప్పవని ఎస్ఐ నవీన్ బాబు హెచ్చరించ్చారు. బుధవారం వినాయక చవితిని పురస్కరించుకొని పోలీస్ స్టేషన్ లో స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలోని ఆయాగ్రామాల్లో ఉత్సవకమిటీల ఆధ్వర్యంలో సుమారు 120 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నిమజ్జనం తేదీలను ముందుగానే తెలపాలన్నారు. నిమజ్జనంలో ఎలాంటి ఘర్షణలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. సిఐ వెంకటేశ్వర్లుతో కలిసి వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసే చెరువును సందర్శించామని తెలిపారు.నిమజ్జనాలు ముగిసేవరకు ఉత్సవ కమిటీలే బాధ్యత తీసుకోవాలన్నారు. పండుగను ప్రశాంతంగా జరుపుకోవడమే అందరిలక్ష్యం కావాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

'ఉపాధి'లో లక్ష్యాలు చేరుకోవాలి : పీడీ

ప్రజాశక్తి-లక్కిరెడ్డిపల్లి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో లక్ష్యాలు పూర్తిస్థాయిలో సాధించాలని జిల్లా నీటి యాజమాన్య సంస్థ డైరెక్టర్ వెంకటరత్నం పేర్కొన్నారు మంగళవారం లక్కిరెడ్డిపల్లి మండల సభ భవనంలో లక్కిరెడ్డిపల్లి, రామాపురం మండలాల ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది గ్రామీణ స్థాయిలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం లక్ష్యాలు సాధనకు నిరంతరం పనిచేయాలని ఆదేశించారు. కూలీలకు వంద రోజుల పని కల్పించడంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. మంజూ రు అయిన మామిడి మొక్కల పెంపకం రైతులకు ద్వారా మొక్కలు నాటిం చాలని, మినీ గోకులాలు పూర్తి చేయాలని, పెండింగ్ సోక్ ఫిట్ ఫారం ఫాండ్ పూర్తి చేయాలని సిబ్బంది ఆదేశించారు. లక్ష్యాలు సాధించడంలో క్షేత్రస్థా యిలో ఉపాదాన్ని సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు ఈ సమావేశంలో క్లస్టర్ ఎడి డి.లక్ష్మీనరసయ్య, మండల అభివృద్ధి అధికారి ఉషారాణి ఎపిఒ మురళి, పెంచలయ్య సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఆదర్శ పాఠశాల విద్యార్థిని

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని ఎపి మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి చదువుతున్న మధులత మంగళవారం పులివెందులలో జరిగిన సీనియర్ బాలికల సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ జట్టులో అర్హత సాధించినట్లు పీడీ నీలకంఠరావు తెలిపారు. త్వరలో గుంటూరు నందు జరిగే రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ క్రీడా పోటీల్లో పాల్గొంటుందని చెప్పారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారిణి కళాశాల ప్రిన్సిపల్ లీలా శ్రీహరి, కళాశాల అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో చోటు సంపాదించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకొని ప్రిన్సిపల్ ఆకాంక్షించారు.

ఎరువుల దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని అన్ని ఎరువుల దుకాణాలను మంగళవారం విజిలెన్స్ అధికారులు మురళీకృష్ణ , ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో అన్ని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్, గోడౌన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ దుకాణదారుడైన నాణ్యతలేని, అనుమతి లేని ఎరువులని అమ్మినా, అక్రమంగా నిల్వ ఉంచి నాకఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రతి దుకాణంలో సక్రమంగా అన్ని రిజిస్టర్లు, బిల్స్ నిర్వహించాలని ఆదేశించారు. శ్రీలక్ష్మీ శ్రీనివాస సహకార సంఘం ఎరువుల దుకాణం, వెంకట సాయి ఆగ్రో ట్రేడర్స్ దుకాణాన్ని పరిశీలించారు. ఈ తనిఖీ లో స్థానిక మండల వ్యవసాయ అధికారి సుధాకర్, విజిలేన్స్ కానిస్టేబుల్ టిప్పు సుల్తాన్ పాల్గొన్నారు. **పీలేరు :** కడప విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారుల బృంద పట్టణంలోని ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. స్థానికౕంగా పలు దుకాణాల తనిఖీల్లో భాగంగా శ్రీవేంకటేశ్వర ఫెర్టిలైజర్స్, శ్రీవాసవి కంపెనీ, శ్రీ శ్రీనివాస ఫెర్టిలైజర్స్, మన గ్రోమోర్, అన్నపూర్ణ సీడ్స్ తదితర దుకాణాలను తనిఖీ చేశారు. అసిస్టెంట్ కమిషనర్ బాబు మోసెస్ మాట్లాడుతూ ప్రస్తుతం రైతులకు యూరియా కొరత ఉండడంతో ఎరువుల దుకాణ డీలర్లు యూరియా అక్రమంగా నిల్వ ఉంచి ఎంఆర్‌పి ధరల కంటే అధిక ధరలకు రైతులకు అమ్ముతున్నారన్న ఫిర్యాదులు అందాయని, అలా అధిక ధరలకు యూరియాను విక్రయించిన ఎడల ఆయా డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీలర్ల వద్ద ఉన్న ఎరువులు, వాటికి సంబంధించిన ఇన్వాయిసులను పరిశీలించారు. కార్యక్రమంలో విజిలెన్స్ కానిస్టేబుల్ యుగంధర్, మండల వ్యవసాయ అధికారులు రమాదేవి, ఎఇఒ నజీర్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనాన్ని అందించాలి

ప్రజాశక్తి-కలకడ

మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కదిరాయ చెరువులో మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేక అధికారి దయాకర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. మధ్యాహ్న భోజనంను, చిక్కి లెక్కలను, కోడిగుడ్డు లెక్కలను పరి శీలించారు. అంగన్వాడీ కేంద్రం ,ప్రాథమిక పాఠశాలను కూడా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి చాలా బాగు ందని కితాబునిచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించి విధులకు హాజరుకావాలని, విద్యా ర్థులకు విద్యతో పాటు క్రీడలను నేర్పించాలన్నారు. ఎంఇఒ మునీంద్రనాయక్, ప్రధానోపా ధ్యాయులు సాకే శ్రీనివాసులు, ప్రాథ మిక పాఠశాల కదిరాయచెరువు ప్రధానోపాధ్యాయులు రమేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజంపేట : మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న గంగనపల్లి వెంకటరమణ

మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని గోపగుడిపల్లి కస్పా ప్రజానీకనికి తాగునీటిసమస్యను మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ టిడిపి నాయకులు మంగళవారం బోరు వేయించారు. ఇటీవల గ్రామ ప్రజానీకం తాగునీటి సమస్య పరిష్కరించాలంటూ మంత్రి సోదరుడు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వారు స్పందించి వారి మేనల్లుడు మౌర్య రెడ్డికి ఆదేశాలు ఇవ్వడంతో ఆయన గ్రామ నాయకులతో కలిసి బోర్ వేయించారు. నీరు సమృద్ధిగా పడడంతో గ్రామస్తులు, మహిళలు తమ గ్రామానికి తాగునీటి సమస్య తీరిందని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామానికి తాగునీటి సమస్య పరిష్కారంలో ముఖ్య భూమిక పోయిన గ్రామ నాయకులు వెంకటరామరాజు, సుబ్బారెడ్డి, నాగేంద్రకు, మహిళలు గ్రామస్తులు పార్టీ కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.**రాజంపేట అర్బన్ :** పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా... మట్టి గణపతులే మహాగణపతులు అని చాటుతూ మంగళవారం రాజంపేట పట్టణం సాయినగర్‌కు చెందిన సుంకర సుబ్బరాయుడు, లక్ష్మీదేవి దంపతులు, మన్నూరుకు చెందిన గంగనపల్లి వెంకటరమణ, హైమావతి దంపతులు మట్టి గణపతులను ఉచితంగా పంచిపెట్టారు. పట్టణంలోని సాయినగర్‌లో గల సాయిబాబా గుడి వద్ద సుంకర సుబ్బరాయుడు, మన్నూరులోని మెయిన్ రోడ్డులో గల శ్రీ కోదండ రామస్వామి దేవాలయంలో గంగనపల్లి వెంకటరమణలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా వారు గత కొన్నేళ్ళుగా పట్టణంలో మట్టి గణపతులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. ప్రతి ఒక్కరిలో పర్యావరణ స్పృహ కలిగించాలన్నదే తమ ధ్యేయమని, పర్యావరణాన్ని కాపాడుట కేవలం వ్యక్తి ధర్మమే కాదు., కుటుంబ, సమాజ ధర్మం కూడా అని పేర్కొన్నారు.ఐ కార్యక్రమంలో సుంకర సురేష్, యశోదాదేవి, మల్లెల చిన్న నరసింహులు, సుబ్బలక్ష్మమ్మ, మానవత సేవా సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్ నాయుడు, నందకిషోర్ గౌడ్, గోపాల్, నాగేశ్వరరావు, హరిత, సువర్ణ, విజయ, జగతి, జాగృతి, మన్నూరుకు చెందిన పలువురు యువకులు పాల్గొన్నారు. **మదనపల్లె :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలోని మిట్స్ సోషల్ రెస్పాన్సిబుల్ క్లబ్ ఆధ్వర్యంలో వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయక విగ్రహాల తయారీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ వినాయక చవితి హిందువులు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ప్రధాన పండుగని అన్నారు.విద్యార్థులు తయారుచేసిన మట్టి విగ్రహాలను పరిశీలించిన అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.కార్యక్రమంలో క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ రెడ్డి హేమంత, శాయిజ్ అహమ్మద్, గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ రమేష్ రెడ్డి, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ పవన్ కుమార్ పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** పర్యావరణాన్ని పరిరక్షిద్దాం మట్టి వినాయకుడినే పూజిద్దాం అంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పిలుపు నిచ్చారు. బెంగళూరు బస్టాండ్‌లో సేద ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పఠాన్ ఖాదర్ ఖాన్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మదనపల్లె మత సామరస్యానికి ప్రతీక అన్నారు. ప్రతి సంవత్సరం హిందువుల పండుగల సమయంలో ముస్లింలు ముందుకు వచ్చి తమ వంతు పాత్ర పోషించడం, అదేవిధంగా ముస్లింలు పండుగలు జరుపుకున్నప్పుడు హిందువులు ముందుకు వచ్చి తమ వంతు కృషి చేయడం అనాదిగా వస్తోందన్నారు. **కలికిరి:** వినాయక చవితిని పురస్కరించుకొని కలికిరి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో కురువ పల్లికి చెందిన టిడిపి యువ నాయకుడు సిబ్బాల దినకర్ గౌడ్ రూ.6లక్షలు విలువల చేసే15 వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక సాయిబాబా ఆలయం ప్రాంగణంలో సహకార బ్యాంకు చైర్మన్ నల్లారి చంద్ర కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నల్లారి లక్ష్మీకర్‌రెడ్డి, అధ్యక్షతన 15 గ్రామాలకు 15 విగ్రహాలు అందించారు.

హెచ్‌ఐవిపై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-గాలివీడు

హెచ్ఐవి గురించి ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలని చైల్డ్ ఫండ్ లింక్ వర్కర్ ఎస్. మహబూబ్ బాషా పేర్కొన్నారు. బుధ వారం గోపనపల్లి పంచాయతీ ప్రాథమిక పాఠశాలలో ప్రధానో పాధ్యాయుడు బి. నాగేశ్వర్‌నాయక్ అధ్యక్షతన ర్యాలీ నిర్వహించి సుఖ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. టిబి గురించి వివరించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం అయ్యవారమ్మ, ఆశా వర్కర్ నిర్మల, రమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

క్రైం కార్నర్

భర్త వేధింపులతో భార్య ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

భర్త వేధింపులు భరించలేని భార్య పురుగుల మందు తాగి ఆత్మ హత్యా యత్నానికి పాల్పడింది. ఈ సంఘటన మంగళవారం కురబలకోట మండ లంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు మండలంలోని అంగళ్లు కు చెందిన ఎం.బాలరాజు, భార్య వరలక్ష్మిపై అనుమానం పెంచుకొన్నాడు. మద్యం తాగొచ్చి రోజు భార్యను వేధింపులకు గురిచేస్తున్నాడు. దీంతో భర్త వేధింపులు భరించలేని వరలక్ష్మి పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే బాధితురాలిని మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. నెల రోజుల క్రితం ఈమె తమ్ముడు విషం తాగి మృతి చెందాడు. ఆ విషాదం నుంచి తేరుకునే లోపే వరలక్ష్మి ఆత్మహత్యాయత్నం వారి ని మరింత భయాందోళనకు గురిచేసింది. ముదివేడు పోలీసులు విచారి స్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. మండలంలోని కోట గుడిబండ పంచాయతీ గొల్లపల్లికు చెందిన ధర్మారం కోటాచా (78) మంగళవారం కలకడలో జరుగుతున్న సంతకు వచ్చినట్లు తెలిపారు. ధర్మారం కోటా చారి చిత్తూరు-కర్నూలు జాతీయ రహదారిని దాటుతున్న తరుణంలో పీలేరు నుంచి రాయచోటి వైపు వెళ్తున్న సిమెంట్ లారీ ఢీకొన్నట్లు తెలిపారు.ఈ ప్రమాదంలో కోటాచారికి బలమైన రక్త గాయాలు కావడంతో ప్రమాదం జరిగిన ప్రాంతంలోనే మృతి చెందినట్లు తెలిపారు. అనంతపురం జిల్లా, గుత్తికి చెందిన లారీ డ్రైవర్ రామ్మోహన్ నాయుడుపై మృతుడి కుమారుడు ధర్మారం శివయ్యచారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామాంజనేయులు తెలిపారు.

ఆర్‌టిసి డ్రైవర్‌పై దాడి చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

ఆర్‌టిసి డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తిని మంగళవారం అరెస్టు చేసినట్లు ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన కథనం మేరకు మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో ఆర్‌టిసి డ్రైవర్ రామచంద్రరెడ్డిపై, తంబళ్లపల్లె మండలం పెండేరువారిపల్లి గ్రామానికి చెందిన పెండేరీ చంద్రశేఖర్ అనే వ్యక్తి దాడి చేశాడని చెప్పారు. ఈ సంఘటనపై బాధితుడు రామచంద్రరెడ్డి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు తెలిపారు. నిందితుడిని చంద్రశేఖర్‌ను అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరచగా, న్యాయస్థానం ఆయనను 14రోజుల న్యాయ రిమాండ్ విధించడంతో మదనపల్లి సబ్‌జైలుకు తరలించినట్లు తెలిపారు.